క్లుప్తంగా

డీఎస్‌కు ఘన నివాళి



ఇందల్వాయి: మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం సభ్యులు ఇటీవల మృతి చెందిన ఉమ్మడిరాష్ట్ర మాజీ పీసీసీ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. మండల సంఘం అధ్యక్షుడు గుట్ట గంగాధర్, నాయకులు గడ్కోల్ శ్రీనివాస్, పులి సాగర్, ఎల్‌బీసీ గంగాధర్, దర్మన్ శ్రావణ్, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీహెచ్‌ఎస్‌లో వన మహోత్సవం



సిరికొండ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వన మహోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటారు. కాంగ్రెస్ నాయకుడు వంచ మహేశ్‌రెడ్డి, పీజీహెచ్‌ఎం సతీశ్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వర్షాల కోసం కప్పతల్లి ఆట



సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగు, హుస్సేన్‌నగర్ గ్రామాల్లో వర్షాల కోసం కప్పతల్లి ఆటను గురువారం ఆడారు. కప్పను కట్టిన కర్రను పట్టుకొని ఇంటింటికి తిరుగుతుంటే గ్రామస్తులు కప్పపై, కప్పను మోస్తున్న వారిపై నీళ్లు పోశారు. వర్షాలు కురవాలని దేవుడిని వేడుకున్నారు. తాళ్లరామడుగులో వీడీసీ చైర్మన్ కుందేళ్ల శ్రీనివాస్, మహేందర్, దత్తాద్రి, జాకీర్, చిన్న సాయిలు, నాగుల లింబాద్రి, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేంద్రమంత్రి జన్మదిన వేడుకలు



సుభాష్‌నగర్: నగరంలోని నీలకంఠేశ్వర్ ఆలయంలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బండి సంజయ్‌కుమార్ పేరుతో అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు అడ్లూరి శ్రీనివాస్, రుయ్యాడి రాజేశ్వర్, న్యావనంది గోపాల్, భరత్ భూషణ్, రాగి నారాయణ యాదవ్, అశోక్ గౌడ్, యెండల సుధాకర్, బద్దం కిషన్, జెస్సు అనిల్ కుమార్, రంజిత్, మారంపల్లి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనాభా నియంత్రణకు కృషి చేయాలి



నిజామాబాద్‌నాగారం: ప్రతి ఒక్కరూ జనాభా నియంత్రణకు కృషి చేయాలని, అధిక జనాభాతో అనేక సమస్యలు నెలకొంటాయని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ నుస్రత్ జహాన్ పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో గురువారం కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థినులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అబ్బాయి లింబాద్రి, రవీంద్రనాథ్ గుప్త, కోశాధికారి రాఘవేంద్ర బాబు, ప్రోగ్రాం చైర్మన్ చింతల గంగాదాస్ తదితరులు పాల్గొన్నారు.

కేజ్‌వీల్స్ నడిపితే కేసు నమోదు

ధర్పల్లి: గ్రామాల్లో ఎవరైనా కేజ్‌వీల్స్ నడిపితే కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేస్తామని ఎస్సై విక్రమ్ హెచ్చరించారు. ట్రాక్టర్ యజమానులు కచ్చితంగా కేజ్‌వీల్లకు పట్టీలు బిగించుకోవాలని లేదా లిఫ్టింగ్ పద్ధతి ద్వారా వేరోచోటికి తరలించాలని సూచించారు. కేజ్‌వీల్ ట్రాక్టర్లను రోడ్డుపై నడిపితే ఇనుప చువ్వలతో రోడ్డు ధ్వంసమవడంతో పాటు ప్రభుత్వానికి రూ. కోట్ల నష్టం వాటిల్లుతుందని అన్నారు. అలాగే వాహనదారులకు రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని ఎస్సై తెలిపారు.

వనమహోత్సవానికి సర్వం సిద్ధం

- ప్రణాళిక రూపొందించిన అధికారులు
- ముమ్మరంగా సాగుతున్న పనులు



మార్వాడిగల్లీలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రంలో పచ్చదనం పెంచడమే లక్ష్యంగా వనమహోత్సవ నిర్వహణకు అధికారులు సిద్ధమయ్యారు. ఇప్పటికే మొక్కలు నాటే కార్యక్రమానికి కార్యచరణ రూపొందించారు. ఆయా జోన్ల వారీగా మొక్కలు నాటడంతో పాటు పెంచే బాధ్యతను పక్కాగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు మొక్కలు నాటి పచ్చదానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

జోన్ల వారీగా..

నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు ఉన్నాయి. ఐదు జోన్ కార్యాలయాలు ఉన్నాయి. ఒక్కో జోన్‌కు మొక్కలు నాటి సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. జోన్-1 (నాందేవాడ)కు 70వేల మొక్కలు, జోన్-2(గోల్ హనుమాన్)కు 20వేలు, జోన్-3(పెద్దబజార్)కు 11వేలు, జోన్-4(కంఠేశ్వర్)కు 70వేలు, జోన్-5 (అర్సపల్లి)కి 32వేల మొక్కలు నాటేలా కార్యచరణ రూపొందించారు. ఈ ఏడాది మొక్కలు నాటడంతో పాటు పెంచడానికి, వాటి నిర్వహణకు సుమారు రూ.11కోట్ల7లక్షల70వేల నిధులు కేటాయించారు.

అందరూ మొక్కలు నాటాలి

జిల్లా కేంద్రంలో వనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పల్ సూర్యనారాయణగుప్తా ఇటీవల ప్రారంభించారు. ఆయా జోన్లలో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది అందరూ మొక్కలు నాటాలన్నారు. ప్రజలు సైతం తమ ఇంటి ఆవరణ, కాలనీ రోడ్ల వెంబడి మొక్కలు నాటాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు తోడ్పడాలన్నారు. అయితే వర్షాలు సక్రమంగా పడకపోవడంతో మొక్కలు నాటే కార్యక్రమం నెమ్మదిగా సాగుతోంది.

“వనమహోత్సంలో పాల్గొనాలి

వనమహోత్సంలో ప్రజలందరూ పాల్గొనాలి. ఇప్పటికే మొక్కలు నాటే కార్యక్రమం ఆయా జోన్ల పరిధిలో జోరుగా సాగుతోంది. ప్రజలు తమ ఇంటి ఆవరణలో, కాలనీ రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా చూడాలి. అందరూ పాల్గొని విజయవంతం చేయాలి.

– మురళీమోహన్, మున్సిపల్ ఇంజినీరింగ్ ఈఈ

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న సేవా సమితి సభ్యులు

సుభాష్‌నగర్: ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా.. మౌలిక వసతులు కల్పించకపోవడం సిగ్గుచేటని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ విమర్శించారు. నగర శివారులోని సారంగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గురువారం సందర్శించారు. రెండ్రోజుల క్రితం 8వ తరగతి చదువుతున్న సులోచన పాఠశాలలో విద్యుత్ షాక్‌కు గురై గాయాలపాలైన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న ఎమ్మె ల్యే విద్యార్థి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం వారి తల్లిదండ్రులతో కలిసి పాఠశాలకు చేరుకుని ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. సమస్యను డీఈవో దుర్గాప్రసాద్ దృష్టికి ఫోన్ ద్వారా తీసుకెళ్లారు. అర్బన్ నియోజకవర్గంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీస సదుపాయాలు కల్పించడం లేదని, వెంటనే వసతుల కల్పనపై ప్రభుత్వం దృష్టిసారించాలని డిమాండ్‌చేశారు. ఎమ్మెల్యే వెంట బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఖైజర్, నాయకులు ఆనంద్, పవన్, కృష్ణ, బాబీ, నాయకులు పాల్గొన్నారు.

సమాజ సేవకు కృషి చేయాలి

నిజామాబాద్‌నాగారం: ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమాజ సేవకు కృషి చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని దుబ్బ రోడ్డులో ఉన్న ఇందూరు యువత కార్యాలయాన్ని ఎమ్మెల్యే గురువారం సందర్శించారు. మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా ఇందూరు యువత చేస్తున్న సేవా కార్యక్రమాలు అందరికి స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. మనశ్శాంతి కోవెల ఆశ్రమ ఏర్పాటు, నిర్మాణానికి తన వంతు సహకారం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు, సంస్థ అధ్యక్షుడు చిటిమిల్ల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ మద్దుకూరి సాయిబాబు, సుమిల శర్మ, సుజాత సూర్యరాజ్, చందా జగన్ మోహన్, దారం గంగాధర్, సూజాత రెడ్డి, జయదేవ్, రాజు, నవనాథ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జగన్నాథ రథయాత్రను విజయవంతం చేయాలి



విలేకరులతో మాట్లాడుతున్న ఇస్కాన్ ప్రతినిధులు

నిజామాబాద్‌నాగారం: ఇస్కాన్ ఇందూరు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించే శ్రీజగన్నాథ యాత్రను ప్రజలు విజయవంతం చేయాలని ఇందూరు ఇస్కాన్ కంఠేశ్వర్ అధ్యక్షుడు రమానందగౌరదాస్ కోరారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇస్కాన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. జగన్నాథ రథయాత్ర భారతీయ సంస్కృతిలో ఒక అంతర్భాగమన్నారు. శ్రీకృష్ణ భగవానుడు తన శాశ్వత సంబంధీకులైన సర్వప్రాణ కోటికి మేలు చేకూర్చడానికి జగన్నాథుడిగా ఈ లోకంలో అవతరించారన్నాయ. ఈ యాత్ర కంఠేశ్వర్ మందిరం నుంచి బయలుదేరి రైల్వేకమాన్, బస్టాండ్, గాంధీచౌక్, ఆర్ఆర్ చౌరస్తా, పూలంగ్ చౌరస్తా, విజయలక్ష్మిగార్డెన్ వరకు చేరుకుంటుందన్నారు.

అనంతరం గార్డెన్‌లో భజన, ప్రవచనం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు వేదాంత చైతన్య దాస్, ఆదిపురుశందాస్, అశోక్‌నిలయ్‌దాస్, నితయ్‌చంద్‌దాస్, బలరకు ఆదిగురుదాస్, రమణా గోపేద్‌దాస్, సర్వనాత్‌ప్రభు, నవరూపా ముఖుంద దాస్, సునీల్, అక్షవ్, సుమంత్, భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

నిబంధనల ఉల్లంఘనపై సీరియస్



సాక్షి ఎఫెక్ట్..

నిజామాబాద్‌నాగారం: నగరంలోని గంగస్థాన్ ఫేజ్ – 3లో నిబంధనలకు విరుద్ధంగా ఇళ్ల నిర్మాణం కొనసాగుతున్న వైనంపై 'సాక్షి'లో 'నిబంధనలు బేఖాతరు' శీర్షికన కథనం ప్రచురితం కావడంతో అధికారులు సీరియస్‌గా స్పందించారు. గురువారం క్షేత్రస్థాయికి వెళ్లి ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. బిల్డర్ సురేందర్‌కు టౌన్‌ప్లానింగ్ టీపీఎస్ ప్రవీణ్‌కుమార్, రూరల్ తహసీల్దార్ నోటీసులు ఇచ్చారు. పనులను నిలిపివేయాలని ఆదేశించారు. లేనిపక్షంలో చర్యలుంటాయని స్పష్టం చేశారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

సుభాష్‌నగర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంఘం జిల్లా అధ్యక్షుడు పండరినాథ్, ప్రధానకార్యదర్శి పడాల భోజాగౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం కలెక్టరేట్‌కు తరలివచ్చిన రిటైర్డ్ ఉద్యోగులు అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. మేనిఫెస్టోలో పొందుపర్చిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ప్రతినెలా ఒకటో తేదీన పెన్షనర్లకు పెన్షన్ చెల్లించడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెన్షనర్లకు నగదు రహిత వైద్యం సమస్యగా మారిందని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ద్వారా పెన్షనర్ల మూల పెన్షన్ నుంచి 1 శాతం మినహాయించి వెంటనే నగదు రహిత వైద్యం అందించే ఏర్పాటు చేయాలని కోరారు. పెన్షనర్ల నుంచి కమ్యూటేషన్ రికవరీ కనీసం 12ఏళ్లకు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెన్షనర్లకు రావాల్సిన డీఆర్‌ను నాలుగు వాయిదాలు విడుదల చేసి, ఏకమొత్తంలో బకాయిలు చెల్లించాలని, పెన్షనర్ల మిగతా సమస్యలపై ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి శ్రీనివాస్‌రెడ్డి, ఆర్మూర్, నిజామాబాద్, భీమ్‌గల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జ్ఞానేశ్వర్, జగత్‌రెడ్డి, గంగారాం, ఎం రాజేశ్వర్ రావు, దయాకర్‌రావు, మురారి, ఉద్యోగుల సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడిగా సాయి బసవ

సుభాష్‌నగర్: నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడిగా సాయి బసవను తెలంగాణ స్టేట్ చైర్మన్ అబ్దుల్ రహీమ్ గురువారం నియమించారు. ఈమేరకు బసవకు రహీమ్ నియామకపత్రం అందజేశారు. తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షుడు, ఇండియా ఇన్‌చార్జి, స్టేట్ చైర్మన్లకు కృతజ్ఞతలు తెలిపారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ నియమ, నిబంధనలు పాటిస్తూ త్వరలోనే జిల్లాలోని డివిజన్లు, మండల కమిటీలను ఏర్పాటు చేస్తానన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.


భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటుదాం



పిప్రిలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి

పెర్కిట్: భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని పిప్రి గ్రామంలో గురువారం నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు. అధికారులు, ప్రజా ప్రతినిధులకు లక్ష్యాలను నిర్దేశించి మొక్కలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కబ్జాకు గురవుతున్న చెరువులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాయిరాం, ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో సురేశ్, బీజేపీ మండల అధ్యక్షుడు రోహిత్ రెడ్డి, నాయకులు కేసీ ముత్తెన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాలక్ష్మి పండుగ



మోపాల్: మండలంలోని న్యాల్‌కల్‌లో మహాలక్ష్మి పండుగను గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు బోనాలను ఊరేగించి అమ్మవారికి సమర్పించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మార్సీలో పాఠశాలల ఆడిట్

రుద్రూర్: మండల కేంద్రంలోని విద్యా వనరు ల కేంద్రంలో సమగ్ర శిక్షా అభియాన్ బృందం సభ్యులు గురువారం ఆడిట్ నిర్వహించారు. కోటగిరి, పొతంగల్, రుద్రూర్ మండలాలకు చెందిన ఉపాధ్యాయులు వారి పాఠశాలల వివరాలను ఆడిట్ బృందానికి అందజేశారు. పా ఠశాలలకు మంజూరైన నిధులు, చేపట్టిన ప నులు, చెల్లించిన డబ్బుల రసీదులు, క్యాష్ బు క్, తీర్మాన ప్రతులను బృందం సభ్యులు పరిశీలించారు. శుక్రవారం వర్ని, మోస్రా, చందూర్ లో ఆడిట్ ఉంటుందని పేర్కొన్నారు.

నేటి చిత్రం..



అధ్వానంగా మారిన గూపన్‌పల్లి రోడ్డు

గుంతలమయంగా రోడ్లు

నగర పరిధిలోని గూపన్‌పల్లికి వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. వర్షాలు కురవడంతో వర్షపునీరు గుంతలలో చేరడంతో రహదారి చెరువును తలపిస్తోందని వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నీరు నిలిచిఉండటంతో గుంతలు ఏర్పడక ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి గుంతలను పూడ్చి మరమ్మతులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

ధర్మబద్ధమైన జీవితమే గురుపూజ సందేశం

- ఆర్‌ఎస్‌ఎస్ తెలంగాణ ప్రాంత కార్యవాహ రమేశ్



మాట్లాడుతున్న కాచం రమేశ్

సుభాష్‌నగర్: ప్రతి మనిషి తన జీవితంలో నిర్వహించే అన్ని కర్మలకు ధర్మాన్ని జోడించినప్పుడే ఆ జీవితం ధన్యమవుతుందని, ధర్మబద్ధమైన జీవితమే గురుపూజ సందేశమని ఆర్‌ఎస్‌ఎస్ తెలంగాణ ప్రాంత కార్యవాహ కాచం రమేశ్ పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ ఇందూరు నగర శాఖ ఆధ్వర్యంలో గురువారం గురుపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య వక్తగా హాజరైన రమేశ్ మాట్లాడుతూ.. పూర్వీకుల్లో చాలామంది పేర్లు మనం మర్చిపోయినా ఛత్రపతి శివాజీ, స్వామి వివేకానంద, మహారాణా ప్రతాప్ లాంటి మహనీయులను మాత్రం శతాబ్దాలు గడిచినా ప్రతినిత్యం స్మరించుకుంటున్నామని తెలిపారు. అందుకు కారణం వారు నిర్వహించిన ధర్మబద్ధమైన జీవితమేనని అన్నారు. భారతీయులందరి జీవితాల్లో గురువు పాత్ర అనిర్వచనీయమైందన్నారు. కార్యక్రమంలో ప్రముఖ గుండె వైద్య నిపుణుడు సందీప్‌రావు, విభాగ సంఘచాలక్ నిమ్మల ప్రతాపరెడ్డి, నగర కార్యవాహ అరుగుల సత్యం, సహ కార్యవాహాలు సుమిత్, వెంకటేశ్, విభాగ్ కార్యవాహ రాజుల వార్ దిగంబర్, తెలంగాణ ప్రాంత సేవా భారతి కన్వీనర్ వాసుజి తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడికి గురికావొద్దు



డాక్టర్లను సన్మానిస్తున్న మేఘన డెంటల్ కళాశాల ప్రిన్సిపల్ ప్రతాప్‌కుమార్

నిజామాబాద్‌రూరల్: మానసిక ఒత్తిడికి లోనుకావొద్దని జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ అన్నారు. మండలంలోని మల్లారం శివారులో ఉన్న మేఘన దంత వైద్య కళాశాలలో పెరియడంటిక్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'మానసిక ఒత్తిడి – నివారణ' అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తుకారాం రాథోడ్ మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, యోగ సాధనను అలవర్చుకోవాలన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని జీవితంలో ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్కరూ మానసిక ధైర్యాన్ని కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రతాప్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కల్యాణ్ చక్రవర్తి, ప్రమోద్, అనూప్, దేవరత్నం, లక్ష్మణ్‌బోయిపాటి, పావని, ఆస్మా, ఆయా విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో డైట్ సప్లయికి టెండర్

నిజామాబాద్‌నాగారం: ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో డైట్‌సప్లయి కోసం టెండర్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 12వరకు ఉన్న గడువును 16వ తేదీ సాయంత్రం 5గంటల వరకు పొడిగించినట్లు తెలిపారు. డ్యూటీ డాక్టర్స్, రోగులకు భోజన వసతి కల్పించడానికి రెండేళ్ల పాటు టెండర్ వేసినట్లు పేర్కొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	220
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	73,200	వెండి (కిలో)	93,500
22 క్యారెట్స్	67,525		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	50	80	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	50	75
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	80	100	గోబిగడ్డ	30	50
కాకరకాయ	50	75	గోబిపువ్వు	30	50
వంకాయ	10	10	బీట్‌రూట్	20	40
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	50	75	చామగడ్డ	35	50
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	50	70
పుదీనా	80	120	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	50	75			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	భారతీయుడు-2 (తెలుగు)-9.00, 12.30,4.00,7.25, 10.50
స్క్రీన్-2	కల్కి-2898 ఏడీ(తెలుగు) -12.30
స్క్రీన్-3	కల్కి-2898 ఏడీ(తెలుగు) -10.30, 3.20 ,7.00, 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కల్కి-2898 ఏడీ(3డీ తెలుగు)- 11.00 ,6.30 కల్కి-2898 ఏడీ(హిందీ)-2.45,10.15
స్క్రీన్-2	భారతీయుడు-2 (తెలుగు)-11.15, 3.00,6.45,10.30
స్క్రీన్-3	కిల్(హిందీ) -12.15,2.45,9.00 భారతీయుడు-2(తెలుగు)- 5.15
స్క్రీన్ -4	సరఫరా(హిందీ)- 12.20, 3.40,7.00,10.20
దేవి	భారతీయుడు-2 (తెలుగు)
నటరాజ్	భారతీయుడు-2 (తెలుగు)
విజయ్	కల్కి-2898 ఏడీ(తెలుగు)